

కృష్ణకాలనీ : శ్రమదానం చేస్తున్న వెంకటరాణి, రాములు



మహదేవపూర్‌లో వైద్య సిబ్బంది



కాటారం : మద్దులపల్లిలో ట్రాన్స్‌జెండర్లు



మహాముత్తారంలో వైద్య సిబ్బంది



చిట్యాల : ర్యాలీలో పాల్గొన్న జడ్పీటీసీ సాగర్

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి
- జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛతా హీ సేవా
- శ్రమదానం చేసిన అధికారులు, ప్రజాత్రినిధులు
- పిచ్చి మొక్కలు, చెత్తా చెదారం తొలగింపు

కృష్ణకాలనీ, అక్టోబర్ 1: ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని భూపాలపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి, భూపాలపల్లి డీఎస్పీ రాములు అన్నారు. మహాత్మాగాంధీ 150వ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి సఖీ కేంద్రం నిర్వాహకురాలు క్యాతం గాయత్రి ఆధ్వర్యంలో ఆదివారం 17, 28 వార్డుల్లోని సుభాష్ కాలనీ, ఎండీ క్వార్టర్స్‌లో శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సుభాష్ కాలనీ జయశంకర్ పార్కులో మొక్కలు నాటి, పార్కును శుభ్రం చేశారు. అనంతరం కాలనీల్లో స్వచ్ఛతా హీ సేవా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించినట్లయితే ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చన్నారు. కార్యక్రమంలో 17, 28 వార్డు కౌన్సిలర్లు ముంజంపెల్లి మురళీధర్, భూలక్ష్మి, సోషల్ కౌన్సిలర్ మాధవి, తాటం కృష్ణ పటేల్, సునీత, అరుణ, అనూష పాల్గొన్నారు.

### మహదేవపూర్‌లో..

మహదేవపూర్ : మండల కేంద్రంతో పాటు బొమ్మాపూర్, బ్రాహ్మణపల్లి, సూరారం, అంబట్‌పల్లి, బెగ్లూర్, రాపల్లికోట, పెద్దపేట, కుదురుపల్లి, ఎడపల్లి, ఎల్కేశ్వరం గ్రామాల్లో, అంబట్‌పల్లి పీహెచ్‌సీ, మహదేవపూర్ సీహెచ్‌సీలో ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శ్రమదానం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయం వద్ద, బస్టాండ్ ఆవరణలో, ప్రధాన రహదారులపై ఉన్న చెత్తా చెదారం, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో వైద్యులు గంటచం ద్రశేఖర్, సముద్రాల విజయ్ కుమార్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, జీపీ కార్యదర్శులు సమ్మయ్య, దామోదర్ రెడ్డి, రాజు, సతీశ్, వైద్య, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### శ్రమదానం చేసిన ట్రాన్స్‌జెండర్లు

కాటారం : మండలంలోని మద్దులపల్లి గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం ట్రాన్స్ జెండర్లు శ్రమదానం చేశారు. పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. గ్రామస్తులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రాన్స్ జెండర్లు ప్రూటి, రస్నా, సాధి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

### మహాముత్తారంలో..

మహాముత్తారం : మండలంలో ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శ్రమదానం నిర్వహించారు. గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి చెత్త చెదారాన్ని శుభ్రం చేశారు. అనంతరం స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### చిట్యాలలో..

చిట్యాల : స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ గొర్రె సాగర్ విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం పిచ్చి మొక్కలను తొలగించి చిన్నారులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామయ్య, సర్పంచ్ పూర్ణచందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### టేకుమట్లలో..

టేకుమట్ల : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో సర్పంచ్‌లు, కార్యదర్శుల ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా ఆదివారం శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలు, ప్రధాన రోడ్ల వెంట ఉన్న పిచ్చి మొక్కలను, చెత్తా చెదారాన్ని తొలగించారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కార్యాదర్శులు, జీపీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

### చెల్పూరులో..

గణపురం : పరిసరాల పరిశుభ్రతతోనే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని చెల్పూరు సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు అన్నారు. స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా ఆదివారం ఆయన ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన రహదారి పొడవునా శ్రమదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి, ఎంపీటీసీలు సుధర్మ మలహల్‌రావు, చెన్నూరి రమాదేవీ మధుకర్, రజియా, విద్యాసాగర్, అమ్జద్, కళ్లెపెల్లి రవీందర్, హేమంత్, శకుంతల తదితరులు పాల్గొన్నారు.



టేకుమట్ల : శ్రమదానం చేస్తున్న జీపీ సిబ్బంది



గణపురం : రోడ్డు శుభ్రం చేస్తున్న సర్పంచ్



శాంతి ర్యాలీ నిర్వస్తున్న ముస్లింలు

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

మహదేవపూర్, అక్టోబర్ 1 : మండలంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లింలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండల కేంద్రంలోని మదీన మసీద్ కమిటీ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మదీన మసీద్ కమిటీ అధ్యక్షుడు సాహెద్, సభ్యులు, ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



సింహ గర్జనకు తరలివెళ్తున్న గౌడ కులస్తులు

## సింహ గర్జనకు తరలిన గౌడ కులస్తులు

కృష్ణకాలనీ, అక్టోబర్ 1 : హనుమకొండ జిల్లా కేంద్రంలో జరుగుతున్న సింహ గర్జనకు ఆదివారం గౌడ సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్ గౌడ్ ఆ ధ్వర్యంలో కులస్తులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రమేశ్ గర్జనకు వెళ్తున్న వాహనాలను జిల్లా కేంద్రంలో జెండా ఊపి ప్రారంభించారు. తరలిన వారిలో బుర్ర సదానందం, తాటి అశోక్, బుర్ర కుమార స్వామి, వేణుగోపాల్, మోటపోతుల శివశంకర్, శ్రీపతి ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## పౌరుల హక్కులపై అవగాహన

టేకుమట్ల, అక్టోబర్ 1 : మండలంలోని వెలిశాల ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో ఎస్సై సుధాకర్ పౌరహక్కులపై గ్రామస్తులకు ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరుల హక్కులకు ఎవరూ భంగం కలిగించొద్దని, సోదరభావంతో కలిసి జీవించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చింతలపల్లి విజయ స్వామిరావు, ఎంపీటీసీ గంధం వజ్రసారయ్య, అఫ్జల్, బోయిన రజినీకుమార్, కిష్టయ్య, సంపత్, కుమార్, తిరుపతి, సదయ్య, రాజు, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పాలనలోనే ముదిరాజ్‌ల అభివృద్ధి

కృష్ణకాలనీ, అక్టోబర్ 1 : బీఆర్ఎస్ పాలనలోనే ముదిరాజ్ కులస్తులు ఆర్థికంగా అభివృద్ధి చెందారని జంగేడు, వేశాలపల్లి మత్స్య సొసైటీల చైర్మన్లు తూటి దేవేందర్, పర్శవేణి సాంబయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన 2.20 లక్షల చేప పిల్లలను సొసైటీల పరిధిలోని కాశీంపల్లి పెద్ద చెరువు, కోమటి కుంట, మంగళికుంట, మాదిగకుంట, గోపాల మాటు, చింతలమాటు, ఎర్రకుంట, మ్యాదరికుంట, తిప్పిరెడ్డి చెరువు, పెద్దకుంట, చిన్న కుంట, దేవుని ఇప్పమాటుల్లో వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత చేప పిల్లల పంపిణీతో పాటు వాటిని విక్రయించడానికి సబ్సిడీతో కూడిన వాహనాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం అందజేసిందన్నారు. అలాగే ప్రమాద బీమాను రూ. 5 లక్షలకు సీఎం కేసీఆర్ పెంచారని, ఆయనకు ముదిరాజ్ కులస్తులంతా రుణపడి ఉంటారన్నారు. కార్యక్రమంలో జోరు వెంకటేశ్వర్లు, ఈర్ల రాజ్ కుమార్, పర్శవేణి మొగిలి, చిగురు దేవేందర్, కొంతం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



చేప పిల్లలను వదులుతున్న సొసైటీల చైర్మన్లు



వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషిచేస్తా

గణపురం, అక్టోబర్ 1 : మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల కమ్యూనిటీ హాల్ విషయమై భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి దృష్టికి తీసుకెళ్లి మంజూరుకు కృషి చేస్తానని సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ గణపతి భవన నిర్మాణ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు సలువాది సదానందం అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి సర్పంచ్‌తో పాటు పీఏసీఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి సహాయ సహకారాలందిస్తామన్నారు. కార్యక్రమంలో వడ్లకొండ నారాయణ గౌడ్, రమేశ్, గడ్డం వెంకటేశ్వర్లు, ఆనందం, సారయ్య, రాజు, భిక్షపతి, భద్రయ్య, రవి, జగదీశ్, స్వామి, రాజ్ కుమార్, ఆనందం, సురేశ్, నరేశ్, రజినీకాంత్ పాల్గొన్నారు.

## 4న ఎస్సీ ఉపకులాల ఆత్మగౌరవ మహాసభ

కృష్ణకాలనీ, అక్టోబర్ 1 : ఈ నెల 4న హైదరాబాద్‌లో ఎస్సీ 57 ఉపకులాల ఆత్మ గౌరవ మహాసభ జరగనుందని, దీనిని విజయవంతం చేయాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు గడ్డం ప్రసాద్ పిలుపుచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బాంబుల గడ్డలోని బేడ బుడిగ జంగాల కాలనీలో మహాసభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ సభకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మనువడు ప్రకాష్ అంబేద్కర్, కొమరం భీం మనుమడు కుమ్రా సోనే రావ్ భీంలు హాజరవుతున్నారని, జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో గడ్డం తిరుపతి, లక్ష్మణ్, దామోదర్, తూర్పాటి రవి, శేఖర్, సారయ్య, శ్రీనివాస్, రాములు, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఓవర్సీస్ స్కాలర్ షిప్‌నకు గడువు పెంపు

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 1 : బీసీ ఓవర్సీస్ స్కాలర్ షిప్ గడువును ఈ నెల 5 వరకు పొడిగించినట్లు జిల్లా బీసీ సంక్షేమ, అభివృద్ధి అధికారి శైలజ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అర్హులైన అభ్యర్థులు మహాత్మా జ్యోతిబాపూలే బీసీ విదేశీ విద్యా నిధి కోసం http://www.telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.



కంటి పరీక్షలు చేస్తున్న వైద్య నిపుణులు

## ఉచిత కంటి పరీక్షలు

మహదేవపూర్, అక్టోబర్ 1 : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. సుమారు 300 మందికి పరీక్షలు నిర్వహించి పలువురికి అద్దాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. 56 మందిని శస్త్ర చికిత్సలకు రెఫర్ చేశారని, వీరికి వారం రోజుల్లో కరీంనగర్‌లోని రేకుర్తి లయన్స్ క్లబ్ కంటి దవాఖానలో కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు మారుతి వెల్లడించారు. కార్యక్రమంలో నేత్ర వైద్య నిపుణులు దత్తాగౌడ్, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంబరాతి పోచన్న, సభ్యులు బల్ల శ్రావణ్, శంకర్, చింతకింది రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం చేస్తున్న చెల్పూరు సర్పంచ్

గణపురం, అక్టోబర్ 1 : మండలంలోని చెల్పూరులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన చెన్నూరి సారమ్మ కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు ఆదివారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చెన్నూరి రమాదేవీ మధుకర్, సొసైటీ డైరెక్టర్ మాధవరావు, కుల పెద్దలు దేవేందర్, రమేశ్, మధుకర్, శంకర్, భాస్కర్, రాజ శేఖర్, ప్రశాంత్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.